**గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ సురేష్ కుమార్ కైత్**

**క్రిమినల్ అప్పీలు నెం.579,580 మరియు 581/2016**

**ఉమ్మడి తీర్పుః –**

వాస్తవము, మరియు చట్టముల ప్రశ్న సంబంధించి మరియు ప్రస్తుత క్రిమినల్ అప్పీళ్లలో కక్షిదారులు ఒక్కరే అయినందున వలన, ఈ ఉమ్మడి తీర్పు ద్వారా, ఈ కేసులు అన్నీ కలిపి పరిష్కారము, కొరకు తీసుకొనబడినది.

V ప్రత్యేక మేజిస్ట్రేట్, హైదరాబాద్, అప్పీలుదారుడు– ఫిర్యాది దాఖలు చేసిన ఫిర్యాదులను కొట్టివేసిన, సి.సి.నెంలు.1,2 మరియు 3లలో తేది. 02-04-2015న జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల రద్దు చేయుట కొరకు, ఈ అప్పీళ్లు దాఖలైనవి.

నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం, సెక్షన్ 138 క్రింద శిక్షింపదగు నేరములపై, అప్పీలు ద్వారా, ప్రతివాదికి నెం.2 నిందితునిపై చేయబడిన ఫిర్యాదుపై పైన పేర్కొన్న కేసులు నమోదు చేయబడినవి.

తేది.05-09-2012న ప్రమాణ పత్రము వేయుట ద్వారా అప్పీలు దారుడు తన సాక్ష్యమును ఇచ్చేను మరియు ప్రతి–పరీక్ష వాయిదా వేయబడినదనియు, సవాలు చేయబడిన ఉత్తర్వు వెల్లడించుచున్నది.ఆ తుదుపరి,ఇంతకు ముందు కోర్టు నుండి కేసు బదిలీ చేయబడినది. అప్పీలుదారుడు– ఫిర్యాది గైర్హజరయ్యారని మరియు ఎటువంటి ప్రాతినిధ్యము లేదు, అందువలన కేసు 05-02-2015కు వాయిదా వేయబడెను.ఆ రోజున కూడా అప్పీలుదారుడు గైర్హాజరయ్యను.23-03-2015న కూడా ఫిర్యాది పి.డబ్ల్యు-1 గైర్హాజరయ్యేను.

అప్పీలు దారునిపై గైర్హాజరీ వలన, కేసు పెండింగ్ లో ఉన్నదనియు ప్రతివాది నెం.2 విచారణ కోర్టులో హాజరౌతున్నారనియు, ప్రతివాది నెం.2 యొక్క విద్యావంతులైన న్యాయవాది నివేదించెను.సవాలు చేయబడిన ఉత్తర్వులలో కలుగ చేసుకొనుటకు ఆధారములు లేవని, ప్రస్తుత అప్పీళ్లను కొట్టి వేయవలెనని, ఆయన ఇంకా నివేదించెను.

మొత్తము మూడు కేసులలోను మొత్తము చెక్కు విలువ రూ.3.50 కోట్లు అనునది అంగీకరించబడిన వాస్తవము.ఈ కాలంలో, పిటిషనరు అనారోగ్యంతో ఉన్నదనియు, అందువలన ఆయన ప్రతినిధి హాజరు కాగలరని, కానీ విచారణ కోర్టు సి.సి.నెం.లు 1 నుండి 3/2015 లను కొట్టివేసినది.

కేసులలోని వాస్తవములు మరియు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, హైదరాబాద్, ప్రత్యేక మేజిస్ట్రేటు, సి.సి.నెం.1 నుండి 3/2015లో, తేది.02-04-2015 ఉత్తర్వును ఇందు మూలముగా, నేను రద్దు చేయుచున్నాను, కానీ, అది బార్ అసోసియేషన్, క్రిమినల్ కోర్టులు, నాంపల్లి,హైదరాబాద్ నందు, ప్రతి ఒక్క కేసులో రూ.10,000/- చొప్పున (పదివేల రూపాయలు) అప్పీలుదారుడు చెల్లించు షరతులకు లోబడి ఉండును.

ఆ ప్రకారంగా, ప్రస్తుత క్రిమినల్ అప్పీళ్లు అనుకూలంగా పరిష్కరించడినవి.

ఫలితంగా, ఏదైనా ఇతర పిటిషన్లు పెండింగులో ఉన్నట్లయితే అవి నిష్ఫలమైనవిగా పరిష్కరించబడినవి.

**సురేష్ కుమార్ కైత్, న్యాయమూర్తి**

తేదీ.21-12-2016